Registered No.HSE-49/2012-2014. [Price Re. 1-25 Paise.

RIGHT TO INFORMATION

ఆంధ్ర ప్రదేశ్ రాజ పత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

PART-I EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 44 ] HYDERABAD, WEDNESDAY, JANUARY 18, 2012.

## NOTIFICATIONS BY GOVERNMENT

— x —

### LABOUR, EMPLOYMENT, TRAINING & FACTORIES DEPARTMENT

*(Lab. II)*

REVISION OF MINIMUM RATES OF WAGES PAYABLE TO EMPLOYEES IN THE EMPLOYMENT IN "DOMESTIC WORKERS" IN PART-I OF THE SCHEDULE OF THE MINIMUM WAGES ACT, 1948 - FINAL NOTIFICATION.

*[G.O. Ms. No. 60, Labour, Employment, Training and Factories (Lab.II), 1st November, 2011.]*

In exercise of the powers conferred by sub-section (1) of Section 3 and sub-section (2) of Section 5 of the Minimum Wages Act, 1948 (Act 11 of 1948) and of all other powers hereunto enabling, the Governor of Andhra Pradesh hereby revises the minimum rates of wages which shall consist of basic wage as specified in column (3) of the Schedule appended to this notification as payable to each category of employees specified in the corresponding entry in column (2) thereof and employed in the employment in "DOMESTIC WORKERS" included in part-I of the Schedule to the Minimum Wages Act, 1948 in the State of Andhra Pradesh as the same having been previously published in the Andhra Pradesh Gazette No.701, Part-I Extraordinary, dt.14-12-2010 vide G.O.Rt.No.1417, Labour Employment Training & Factories (Lab.II) Department, dt. 10-12-2010 as required by clause (b) of sub-section (1) of Section 5 of the said Act, and after taking into consideration of the objections / suggestions received within the stipulated period.

2. The minimum rates of wages so fixed shall come into force with effect from the date of publication of this notification in the Andhra Pradesh Gazette.

**SCHEDULE**

**NAME OF THE EMPLOYMENT : DOMESTIC WORKERS**

| Sl. No. | Name of the Category | Duration of working hoiurs per day | Basic Wage (Rs.) |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1 | Cleaning of Vessels / Washing the Clothes / Sweeping and Swabbing floor / Baby sitting / Care of Old or Infirm persons / Kitchen Shopping / Taking children to school and back / Other house hold chores. | ½ hour<br>1 hour<br>1 ½ hour<br>8 hours | 284<br>565<br>848<br>4521 |

**ANNEXURE**

**COST OF LIVING ALLOWANCE**

The minimum basic rates of wages fixed are linked to the Consumer price Index Numbers for the industrial workers at 835 points (Base year 1982 =100 series). The Commissioner of labour shall notify the Cost of Living Allowance for every six months i.e., 1st April and 1st October of the calendar year. For this purpose, the average rise in the State Industrial Workers consumer Price Index numbers for half year ending December and June respectively shall be taken into account. For every rise of one point over and above 835 points, an increase of Rs. 5.40 (Rupees Five and Forty paise only) per point per month shall be paid as dearness allowance to all the categories covered in the Scheduled Employment.

**NOTE :**

1. Employees are exempted from maintenance of registers and records and Inspectors are prohibited from entry to any residential location. But the Joint Commissioner of Labour can direct any inspector to inspect any domestic premises under any of the Labour Enactments and Rules there under.
2. Employment of children below the age of 14 years is prohibited.
3. To arrive at daily wage, the monthly wage shall be divided by 26, which includes the rest day wages.
4. If appointed for lesser hours in a day, wage should be calculated proportionately.
5. Where the nature of work is the same, no discrimination on the payment of minimum rates of wages should be made in respect of male and female workers.
6. Where any category of employee is actually in receipt of higher rate of wages than those specified above, shall continue to be paid such higher wages.
7. The above minimum wages is exclusive of any food, clothing and other perks extended for the worker.

**D. SREENIVASULU,**
*Secretary to Government.*

-----x-----

1948, కనీస వేతనాల చట్టం – 1948, కనీస వేతనాల చట్టంలోని అనుసూచి 1వ భాగంలో "ఇండ్లలో పనివార్లుగా" పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లించే కనీస వేతనాల రేట్ల సవరణ – తుది ప్రకటన – ఉత్తర్వులు – జారీ చేయడమైంది.

-----

***[జి. ఓ. ఎం. ఎస్. నెం.60, కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు (కార్మిక – 2) శాఖ తేది: 01-11-2011.]***

1948, కనీస వేతనాల చట్టం – (1948లో 11వ చట్టం) 3వ విభాగపు (1)వ ఉప-విభాగం, 5వ విభాగపు (2)వ ఉప-విభాగాల ద్వారా లభ్యమైన అధికారాలను ఇందుకు వీలుకల్పించే అన్ని ఇతర అధికారాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఈ ప్రకటనకు జతపరిచిన అనుసూచి (2)వ గడిలో తత్సమానమైన నమోదులో నిర్దిష్టపరచిన ఉద్యోగుల ఒక్కొక్క వర్గానికి 1948, కనీస వేతనాల చట్టం, 1వ భాగంలో చేర్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "ఇండ్లలో పనివారిగా" పనికి నియమితులైన ఉద్యోగులకు చెల్లించే (3)వ గడిలో నిర్దిష్టపరిచిన విధంగా మూలవేతనంతో కూడి ఉండే వేతనాల కనీస రేట్లను ఇందుమూలంగా సవరిస్తున్నారు.నిర్ణీత గడువులోపల అందిన ఆక్షేపణలు / సలహాలను పరిశీలనలోనికి తీసుకున్న తర్వాత దీనిని సదరు చట్టంలో 5వ విభాగం (1)వ ఉప-విభాగం (బి) కండంలో కోరిన విధంగా 10-12-2010 తేదీగల కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు (కార్మిక – 2) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం. 1417 ద్వారా 14-12-2010 తేదిగల ఆంధ్రప్రదేశ్ గెజిట్ నెం. 701 అసాధారణ సంచిక 1వ భాగంలో లోగడ ప్రచురించడమయింది.

2. ఈ విధంగా నిర్ణయించిన కనీస వేతనాల రేట్లు ఈ ప్రకటనను ఆంధ్రప్రదేశ్ గెజిటులో ప్రచురించిన తేది నుండి అమలులోకి రావాలి.

## అనుసూచి

**ఉపాధి పేరు : "ఇండ్లలో పనివార్లు".**

| వరుస సంఖ్య | ఉద్యోగి వర్గం పేరు | రోజుకు పని గంటలు | మూల వేతనం (రూపాయలలో) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | వంట పాత్రల శుభ్రత / బట్టలు ఉతకడం /<br>నేలను ఊడ్చడం, తుడవడం / బేబి సిట్టింగు /<br>వృద్ధులు లేదా అశక్తతో వున్న వ్యక్తుల సంరక్షణ /<br>వంట సరుకులను తేవడం / పిల్లలను స్కూల్‌కు<br>తీసుకు వెళ్లడం మరల తీసుకొని రావడం /<br>ఇతర ఇంటి సంబంధిత పనులు | ½ గంట<br>1 గంట<br>1½ గంట<br>8 గంటలు | 284<br>565<br>848<br>4521 |

## అనుబంధం
## జీవన వ్యయ భృతి

పారిశ్రామిక కార్మికులకు 835 పాయింట్ల వద్ద (మూల సంవత్సరం 1982 = 100 సిరీసు) వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలకు నిర్ణయించిన కనీస మూల వేతనపు రేట్లను అనుసంధించడమయింది. కార్మిక శాఖ కమీషనరు జీవన వ్యయ భృతిని ప్రతి ఆరు నెలలకు అంటే ఏప్రిల్ 1వ తేదిన, అక్టోబరు 1వ తేదిన ప్రకటించాలి. ఇందుకోసం వరుసగా డిసెంబరు, జూన్ మాసాలతో అంతమయ్యే అర్ధ సంవత్సరం కోసం రాష్ట్ర పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలలో పెరుగుదలను పరిగణనలోకి తీసుకోవాలి. 835 పాయిట్లకు పైబడిన ప్రతి పాయింటు పెరుగుదలకు అనుసూచిత ఉపాధితో వర్తించే వర్గాలన్నింటికి కరువు భత్యంగా పాయింటుకు నెలకు రూ.5.40 (ఐదు రూపాయల నలభై పైసలు మాత్రమే) చెల్లించాలి.

**గమనిక :**

1. రిజిస్టర్లు రికార్డుల నిర్వహణ నుండి యజమానులను మినహాయించడమయింది. ఏదేని నివాసిత స్థలంలో ఇన్‌స్పెక్టర్లు ప్రవేశించడాన్ని నిషేధించడమయింది. అయితే, ఏవేని కార్మిక చట్టాలు, వాటి క్రింద గల నియమాల క్రింద ఏదేని గృహ ఆవరణలో తనిఖీ చేయమని ఎవరేని ఇన్‌స్పెక్టరును కార్మిక శాఖ జాయింట్ కమీషనర్ ఆదేశించవచ్చును.

2. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల పిల్లలకు ఉపాధిని నిషేధించడమయింది.
3. దినసరి వేతనాన్ని లెక్కగట్టడానికి, నెలసరి వేతనాన్ని 26తో భాగించాలి. ఇందులో విశ్రాంతి దినం వేతనాలు చేరి వుంటాయి.
4. ఒక రోజులో తక్కువ గంటలకు నియమించినట్లయితే, ఆ దామాషాలో వేతనాన్ని లెక్కగట్టాలి.
5. పని స్వభావం ఒకటేగా ఉన్నపుడు, పురుషులు, మహిళా కార్మికుల విషయంలో కనీస వేతన రేట్ల చెల్లింపులో ఎటువంటి విచక్షణ చూపకూడదు.
6. ఏదేని కేటగిరీకి చెందిన ఉద్యోగి వాస్తవానికి పైన నిర్దిష్టపరచిన వాటికంటే అధిక వేతన రేట్లను పొందుతున్నట్లయితే, అట్టి అధిక వేతనాలు చెల్లించడాన్ని కొనసాగించాలి.
7. కార్మికునికి ఆహార, వస్త్ర, ఇతర వదుపాయాలు మినహాయించి పై వేతనాలు వర్తిస్తాయి.

**డి. శ్రీనివాసులు,**
ప్రభుత్వ కార్యదర్శి.